జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
సోమవారం, మార్చి 11, 2024 పేజీలు 08



## మెగా జాబ్ మేళాలో ఎంపికైన అభ్యర్థులకు
# ఎంపిక పత్రాలను అందజేత
### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ

పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మార్చి –10: ప్రైవేట్ రంగంలో ఉద్యోగాల కల్పన కోసం ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాను యువత సద్వినియోగం చేసుకోవాలని తెలుపుతూ, జాబ్ మేళాలో ఎంపికైన అభ్యర్థులకు ఎంపిక పత్రాలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ అందజేశారు. ఆదివారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ మంథనిలోని నృసింహ శివ కిరణ్ గార్డెన్స్ లో తెలంగాణ స్టేట్ సొసైటీ ఫర్ ట్రైనింగ్ అండ్ ఎంప్లాయిమెంట్ ప్రమోషన్ (టి.ఎస్.– ఎస్.టి.ఇ.పి) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాను సందర్శించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ మాట్లాడుతూ, నిరుద్యోగ యువతీ యువకులకు ప్రైవేటు రంగంలో గల ఉన్న ఉపాధి అవకాశాలు మిగతా 2లో..

# వ్యాయామంతోనే సంపూర్ణ ఆరోగ్యం
## దినచర్యలో వ్యాయామాన్ని భాగం చేసుకోండి

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**
**ఉల్లాసంగా, ఉత్సాహంగా 5కే రన్**
**మూడు కిలో మీటర్లు రన్నింగ్ చేసిన కలెక్టర్**

కరీంనగర్, మార్చి 10, (ప్రజాజ్యోతి): మానసికోల్లాసం తోపాటు సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని, దీనిపై అందరూ ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. వ్యాయామాన్ని దినచర్యలో ఒక భాగం చేసుకోవాలని సూచించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఆదివారం కరీంనగర్ రన్నర్స్ అండ్ సైక్లిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కరీంనగర్ లోని మానేరు డ్యాంపై 5కే రన్, వాకింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై 5కే రన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యంగా ఉత్సాహంగా ఉండాలంటే ప్రతి రోజూ శారీరక వ్యాయామాన్ని చేయాలని సూచించారు. ఆరోగ్యంపై నిర్లక్ష్యంగా ఉండవద్దని పేర్కొన్నారు. బాధ్యత లు, పని ఒత్తిడి ఎక్కువ ఉండడం వల్ల మహిళలు తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని తెలిపారు. ఒత్తిడి, మానసిక సమస్యల నుంచి బయట పడాలంటే ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ముఖ్యమని పేర్కొన్నారు. ఫిట్నెస్ పై కరీంనగర్ ప్రజల్లో ముఖ్యంగా మిగతా 2లో..







# బీజేపీ గూటికి కాంగ్రెస్ నేత గోమాస శ్రీనివాస్
### పెద్దపల్లి బిజెపి అభ్యర్థిగా గోమాసకు అవకాశం

పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మార్చి 10: పెద్దపల్లి లోకసభ నియోజకవర్గ రాజకీయాల్లో అనూహ్య పరిణామాలు చోటు చేసుకున్నాయి. పెద్దపల్లి నుండి కాంగ్రెస్ పార్టీ టికెట్ ఆశించిన నేతకాని మహర్ హక్కుల పరిరక్షణ సంఘం జాతీయ అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోమాస శ్రీనివాస్ బీజేపీలో చేరారు. ఈ మేరకు ఆదివారం నాడు ఆయన న్యూ ఢిల్లీలో బిజెపి తెలంగాణ ఇంఛార్జి తురుణ్ ఛుగ్, ఎంపీ డాక్టర్ లక్ష్మణ్ జీ, పొంగులేటి సుధాకర్ రెడ్డి సమక్షంలో కాషాయం కండువా కప్పుకున్నారు. 2009లో 50 వేల స్వల్ప ఓట్ల మెజార్టీతో పెద్దపల్లి ఎంపీగా ఓడిపోయిన గోమాస శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ తరుపున టికెట్ కోసం తీవ్రంగా ప్రయత్నాలు చేశారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేతో పాటు ఇతర ముఖ్య నేతలతో ఉన్న సాన్నిహిత్యంతో టికెట్ వస్తుందని ఆశించిన గోమాస శ్రీనివాస్ బీజేపీలో చేరడం సంచలనంగా మారింది. మంథని సెగ్మెంట్ పరిధిలోని భూపాలపల్లి జిల్లా కాటారం మండలం గూడురుకు చెందిన గోమాస శ్రీనివాస్ ఈ సారి పెద్దపల్లి బరిలో నిలవాలన్న లక్ష్యంతోనే పావులు కదుపుతున్నారు. పెద్దపల్లి నుండి బీజేపీ తరుపున పోటీ చేసే అభ్యర్థులు బలమైన వారు లేక పోవడం గోమాస శ్రీనివాస్ కు కలిసివచ్చే అవకాశం ఉన్నట్టుగా తెలుస్తోంది. ఇక్కడి నుండి శ్రీనివాస్ టికెట్ ఆశిస్తున్న క్రమంలో కాషాయం కండువా కప్పుకోవడంతో శ్రీనివాస్ ఈ సారి ఇక్కడి నుండి బరిలో నిలిచే అవకాశాలే మెండుగా ఉన్నాయి. నియోజకవర్గంలోని నేతకాని మహర్ సామాజిక వర్గం కూడా బలంగా ఉండడంతో పాటు ఈ ప్రాంతంలో తనకు ఉన్న వ్యక్తిగత పరిచయాలు కూడా లాభిస్తాయని గోమాస శ్రీనివాస్ వర్గీయులు అంటున్నారు. ప్రస్తుతం మోడి మానియాతో పాటు బీజేపీకి సానుకూల వాతావరణం నెలకొని ఉన్నందున గోమాసకు టికెట్ దక్కితే గెలిచే అవకాశాలు ఉంటాయని వారు చెప్తున్నారు.

## నమ్మక ద్రోహంతోనే
# కౌన్సిలర్ల సస్పెండ్

- వ్యక్తిగత స్వలాభం కోసం వైస్ చైర్మన్ ఎన్నికల్లో ఓటు
- బీఆర్ఎస్ నేత చెలిమెడను విమర్శించే హక్కు లేదు
- బీఆర్ఎస్ కౌన్సిలర్ల ఘాటు వ్యాఖ్యలు



వేములవాడ, మార్చి 10, (ప్రజాజ్యోతి): వేములవాడ పట్టణంలో ఆదివారం బీఆర్ఎస్ కౌన్సిలర్లు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాష్ట్ర సమితి పార్టీని మోసం చేసి, మున్సిపల్ వైస్ చైర్మన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థికి ఓటు వేసి వెన్నుపోటు పొడిచినందుకే పార్టీ నుండి కౌన్సిలర్లను సస్పెండ్ చేయడం జరిగిందని తెలిపారు. సస్పెండ్ కాబడిన కౌన్సిలర్లకు బీఆర్ఎస్ పార్టీని, బీఆర్ఎస్ నాయకుడు చల్మెడ లక్ష్మీనరసింహారావు విమర్శించే స్థాయి లేదన్నారు. ముందుగా 3వ వార్డు కౌన్సిలర్, మిగతా 2లో..



### ఎంపీ బండి సంజయ్ ఇచ్చిన హామీని
## నెరవేర్చి గ్రామంలోకి రావాలి

మెట్ పల్లి ప్రతినిధి మార్చ్ 10 ( ప్రజా జ్యోతి) : పార్లమెంటు ఎన్నికల సమయంలో మానేరు డ్యామ్ నుంచి గన్నేరువరం వరకు బ్రిడ్జి నిర్మిస్తానని బండి సంజయ్ హామీ ఇచ్చి మర్చారని బ్రిడ్జి సాధన కమిటీ లీడర్లు సంపతి ఉదయ్ కుమార్, బామండ్ల రవీందర్ ఆరోపించారు. ఆదివారం మైలారం నుండి మానేరు పరివాహక ప్రాంతం సిద్దిపేటకు వెళ్లే వాటర్ పంపు వరకు వివిధ గ్రామాల ప్రజలతో కలిసి ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. బ్రిడ్జి లేని కారణంగా సమయానికి 80 గ్రామాల ప్రజలకు వైద్యం అందని పరిస్థితి ఏర్పడిందన్నారు. బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే బెజ్జంకి , ఇల్లంతకుంట, గన్నేరువరం మండలాలకు చెందిన 80 గ్రామాల ప్రజలకు కరీంనగర్ దగ్గర అవుతుందన్నారు. బ్రిడ్జి నిర్మిస్తానని చెప్పడంతో నమ్మి ఓటేశామని ఎంపీగా గెలిచిన తర్వాత ఏ రోజు మండలానికి రాలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు బ్రిడ్జి కోసం బండి సంజయ్ హామీ ఇచ్చిన వీడియోను టీవీలో చూపిస్తూ బండి సంజయ్ కి గుర్తు చేశారు. వెంటనే బ్రిడ్జి నిర్మించాలని లేదంటే ఉద్యమ కార్యచరణ ప్రకటిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల ప్రజలు పుల్లెల రాములు, సంపతి మహేందర్ ,లక్ష్మణ్, వరాల మల్లేశం, జక్కన్నపల్లి హరీష్,విలాసగరం రాజు, లక్ష్మీరాజం ,శంకరయ్య, పుల్లెల జగన్ , రమేష్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## 2.50 లక్షల ఎల్ ఓ సి మంజూరు చేయించిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు



మంథని, మార్చి 10 (ప్రజా జ్యోతి) మంథని నియోజక వర్గంలోని రామగిరి మండలము కల్వచర్ల గ్రామానికి చెందిన రోడ్డ లక్ష్మి కిడ్నీ సమస్యకి సంబంధించి నిమ్స్ ఆసుపత్రి లో అనారోగ్యంతో చికిత్స పొందుతూ సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలుపగా వెంటనే సి ఎం ఆర్ ఎఫ్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం వీరికి 2 లక్షల 50వేల ఎల్ఓసి ని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మంజూరు చేయించారు. మంత్రి ఆస్పత్రి సహాయకులు వారికి హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందచేయడం జరిగింది. 2.50 లక్షల రూపాయలు మంజూరు చేపించి అండగా నిలిచినా మంత్రి శ్రీధర్ బాబు కు వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## మంథని రామగిరి పోలీస్ స్టేషన్లను తనిఖీ చేసిన రామగుండం సిపి శ్రీనివాసులు

మంథని, మార్చి 10 (ప్రజా జ్యోతి) రామగుండం కమిషనరేట్ పరిధిలోని మంథని, రామగిరి పోలీస్ స్టేషన్ లను సిపి శ్రీనివాసులు ఆదివారం తనిఖీ చేసి రికార్డును పరిశీలించి ఇక్కడి పరిస్థితులపై సిఐ, ఎస్ఐ ను అడిగి తెలుసుకున్నారు. మంథని, రామగిరి పోలీస్ స్టేషన్ లకు సిపిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మొదటిసారి వచ్చిన సీపీకి సిఐ వెంకటేశ్వర్లు, మంథని ఎస్ఐ అప్పాని వెంకటకృష్ణ, రామగిరి ఎస్సై కాత్రేపు సందీప్ కుమార్ లు ఘన స్వాగతం పలికారు.



# నేరాలు అదుపు చేసేందుకు ప్రత్యేక చర్యలు







**రాబోయే ఎన్నికలలో**
**ప్రజలు శాంతియుతంగా వ్యవహరించాలి**
**తమ ఓటు హక్కు ను స్వేచ్ఛగా వినియోగించుకోవాలి**
**మంథని, రామగిరి పోలీస్ స్టేషన్ లను సందర్శించిన సీపీ**
**రామగుండం సిపి ఎం.శ్రీనివాసులు, ఐపిఎస్**

పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మార్చి 10: నేరాలు అదుపు చేసేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు రామగుండం సిపి ఎం శ్రీనివాసులు ఐపీఎస్ అన్నారు. ఈ మేరకు సిపి ఆదివారం నాడు మంథని, రామగిరి పోలీస్ స్టేషన్ లను ఆకస్మిక తనిఖీ చేశారు. తనకి కి వచ్చిన సిపి కి ఏసీపీ ఎం. రమేష్ , సీఐ వెంకటేశ్వర్లు మొక్కను అందించి ఆహ్వాన పలికారు. అనంతరం పోలీస్ స్టేషన్ చేరుకున్న పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలతో పాటు పోలీస్ స్టేషన్ లోని రిసెప్షన్ సెంటర్ సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు సిబ్బంది వివరాలు, నిర్వహిస్తున్న పని తీరు, వారికీ ఏదైనా సమస్యలు ఉన్నాయా అని తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధి బౌగోలిక పరిస్థితులు, ప్రాజెక్ట్ లు, ముఖ్యమైన ప్రదేశాలు, గ్రామపంచాయతిలు, హమ్లెట్ గ్రామాలు, పోలీస్ స్టేషన్ పరిధి గ్రామాల్లో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయనే, వాటిని ఏవిదంగా నియంత్రణ చేయాలి అనే అంశాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవరిస్తూ కేసుకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకుని జాప్యం చేయకుండా పరిష్కరించాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో బీట్లు, పెట్రోలింగ్ పకడ్బందీగా నిర్వహిస్తూ నేరాలను నియంత్రణ చెయ్యాలని అన్నారు. పోలీసు సిబ్బంది ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ తమ తమ విధులు క్రమశిక్షణతో నిర్వహించాలని తెలిపారు. అనంతరం సిపి మాట్లాడుతూ.. రామగుండం పోలీస్ కమిషనర్ గా చార్జ్ తీసుకున్న తర్వాత మొదటిసారిగా మంథని, రామగిరి పోలీస్ స్టేషన్ లను విసిట్ చేయడం జరిగిందన్నారు. మంథని, రామగిరి పోలీసులు నేరాలు అదుపు చేసేందుకు పోలీసులు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారని అన్నారు. రాబోయే ఎన్నికల సందర్భంగా ఫ్రీ ఫెయిర్ అండ్ పీస్ ఫుల్ ఎలక్షన్స్ జరిగేలా, ఎన్నికల సమయంలో సమస్యలును సృష్టించిన వారి పై పూర్తి నిఘా మరియు వారినీ, బాడిలీ ఆఫెండర్స్ ను, రౌడీ షీటర్స్ ను, సస్పెక్ట్ షీట్ ఉన్నవారిని, హిస్టరీ షీట్ ఉన్నవారిని బైండోవర్ చేయాలని తెలిపారు. ఎన్నికల సమయంలో కమ్యూనికేషన్ అనేది చాల ముఖ్యం. పోలిటికల్ వైలెన్స్, దాడులు, లా అండ్ ఆర్డర్ సమస్య, గొడవలు సృష్టంచే అవకాశం ఉన్న సోషల్ మీడియా సందేశాలు, వీడియో లు వైరల్ చేసే విషయాలు, సమస్యాత్మక గ్రామాలను విధిగా పర్యటిస్తూ గ్రామాలపై దృష్టిసారించాలని, రాబోయే ఎన్నికలలో కూడా ఎన్నికలలో ప్రజలు ఎవరు గొడవలకు తావు లేకుండా స్వచ్ఛందంగా తమ నచ్చిన విధంగా స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాలసీలకు వ్యతిరేకంగా పాల్పడే చట్ట వ్యతిరేకమైన చర్యలపై, చేసే వారిపై ప్రత్యేకంగా నిఘా ఉంటుందని చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలు చేసేవారిని ఉపేక్షించేది లేదని పిడి యాక్ట్ అమలు చేస్తామని హెచ్చరించారు. ఇప్పటి నుండి ఎలాంటి చట్ట విరుద్ధమైన చర్యలు చేపట్టిన సహించేది లేదని ప్రవర్తన మార్చుకోవాలని తెలిపారు. అక్రమ దందాలు అరికట్టేందుకు స్థానిక పోలీస్, టాస్క్ ఫోర్క్ పని చేస్తున్నాయని, చట్ట వ్యతిరేకమైన చర్యలు చేసే వారిపై కేసులు కూడా చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం లో గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, మంథని సీఐ వెంకటేశ్వర్లు, మంథని ఎస్ఐ వెంకట కృష్ణ, రామగిరి ఎస్ఐ సందీప్ లు ఉన్నారు.

# 6 గ్యారంటీల అమల్లో ముందడుగు

**జోగన్ పల్లి లో గృహజ్యోతి పథకాన్ని ఆరంభించిన కాంగ్రెస్ నాయకులు.**
**కరెంట్ భారం ఇక చెల్లు పేదవారి ఇంట ఆనందం హరివిల్లు**

కోరుట్ల రూరల్, మార్చ్ 10 ( ప్రజాజ్యోతి ) తెలంగాణలోని అధికార కాంగ్రెస్ ప్రభుత్వం ఫిబ్రవరి 27వ తేదీన 200 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్ అందించే గృహజ్యోతి పథకం కు శ్రీకారం చుట్టిన సంగతి అందరికీ తెలిసిందే, ఈ పథకం ప్రయోజనాలు ఈనెల నుంచి అమల్లోకి వచ్చాయి, గృహ జ్యోతి పథకం కింద మండల వ్యాప్తంగా అర్హులైన విద్యుత్ వినియోదారులకు విద్యుత్ పంపిణీ సంస్థలు జీరో బిల్లులు జారీ చేస్తున్నాయి, మీటర్ రీడింగ్ లో తీసుకున్న సిబ్బంది 200 యూనిట్లు లోపు విద్యుత్ వినియోగించిన అర్హులకు గృహజ్యోతి జీరో బిల్లులను అందజేస్తున్నారు, జీరో బిల్లులు అందు కున్న వినియోదారులు ఎలాంటి బిల్లును చెల్లించాల్సిన అవసరం లేదు, కోరుట్ల మండల జోగన్ పల్లి గ్రామంలో 200 యూనిట్ల లోపు వినియోగించిన ఓ వినియోదారుడికి బిల్లు రూ. 223 కాగా, ఆ మొత్తం స్థానంలో జీరో బిల్లును జారీ చేశారు బిల్లు చిట్టిలలో గృహజ్యోతి సబ్సిడీ కింద ఆ మొత్తాన్ని మైనస్ చేస్తున్నారు, జీరో బిల్లు జారీ చేసేందుకు, అనంతరం జోగన్ పల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బిట్టుకు సహదేవ్ మాట్లాడుతూ. ప్రారంభమైన ఈ ప్రక్రియ మరికొద్ది రోజుల్లోనే మండల వ్యాప్తంగా విస్తరిస్తుందని చెప్పారు, అయితే గృహజ్యోతి స్కీమ్ కింద విద్యుత్ వినియోదారులకు అందిస్తున్న సబ్సిడీ వ్యాయాన్ని కవర్ చేయడానికి డిస్కమ్ లు ప్రతి నెల సబ్సిడీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను తప్ప కుండా అమలు చేసి తీరుతామని ఆయన తెలిపారు, ఈ క్రమంలోనే కాంగ్రెస్ పార్టీ చేపట్టిన రెండో రోజే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిమితి 10 లక్షలకు పెంచింది, ఇక తాజాగా ఫిబ్రవరి 27న రూ. 500 కే గ్యాస్ సిలిండర్, పేద మధ్యతరగతి కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకాలను అమల్లోకి తీసుకొవచ్చింది, ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తాము ఇచ్చిన మాటను నిలబెట్టుకొని ఆరు గ్యారంటీలను నమ్మి ప్రజలు తమకు ఓటు వేశారని, తాము ఇచ్చిన హామీలకు తప్పకుండా నెరవేరుస్తామని ఆయన అన్నారు, విపక్షాలు ఎన్ని తప్పుడు ప్రచారాలు చేసిన తమ ప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ ఆరు గ్యారంటీలను అమలు చేస్తుందని గ్రామ శాఖ అధ్యక్షుడు బిట్కు సహదేవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో, కోరుట్ల నియోజవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏలేటి మైపాల్ రెడ్డి, గంగాధర్, హరీష్, ముత్యపు శేఖర్, బోయిని రమేష్, ఇంద్రాల అశోక్, తేలు రాజుకుమార్, తేలు శ్రీను , విద్యుత్ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో విడీసీలు పెత్తనం చెలాయిస్తే చర్యలు తీసుకుంటాం

**గ్రామాల్లో టెండర్లు వేసిన కూడా కేసులు నమోదు చేస్తాం : మెట్ పల్లి సీఐ నవీన్**

మెట్ పల్లి ప్రతినిధి మార్చ్ 9 ( ప్రజా జ్యోతి) : గ్రామాల్లో విడీసీలు పెత్తనం చెలాయించి టెండర్లు వేసిన, కుల బహిష్కరణలు చేసిన కఠినచర్యలు తీసుకుంటామని మెట్ పల్లి పట్టణ సి ఐ పి.నవీన్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన ప్రజా జ్యోతి ప్రతినిధి తో మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో వీడీసీలు గ్రామాల్లో పెత్తనం చెలాయించిన కుల సంఘాల విషయాల్లో జోక్యం తీసుకున్న ,గ్రామాల్లో టెండర్ పాటలు పాడిన కఠినంగా చర్యలు తీసుకుంటామని సీఐ ఘాటుగా హెచ్చరించారు. గ్రామాల్లో ఎవరికి ఎలాంటి అన్యాయం జరిగినా పోలీస్ స్టేషన్ నేరుగా వచ్చి ఫిర్యాదులు ఇచ్చినట్లయితే తగినటువంటి న్యాయం చేకూరుస్తామని ఆయన మనోగతాన్ని వ్యక్తం చేశారు. వీడీసీలు ప్రజలను పలు విషయాల పేరుతో ఇబ్బంది చేస్తే మాత్రం ఊరుకునేది లేదని పేర్కొన్నారు. అంతే కాకుండా గ్రామీణ ప్రాంతాల్లో గంజాయి ఎక్కువ రవాణా చేస్తున్నట్లు సమాచారం ఉందని, యువత గంజాయిని సేవించి చెడు మార్గంలో పడవద్దన్నారు.




యువత భవిష్యత్తును పెంపొందించుకోవాలని విద్య పట్ల శ్రద్ధ వహించాలని చదువులో రాణించి ఇటు గ్రామానికి అటు కన్న తల్లిదండ్రులకు, విద్య నేర్పిన ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.



## దాహం తీర్చిన దుర్గా వెంకట్ ట్రస్ట్ సభ్యులు

మంథని, మార్చి 10 (ప్రజాజ్యోతి) మలహర్రావు మండలం తాడిచెర్ల గ్రామంలో దుర్గా వెంకట్ సేవా ట్రస్ట్ చైర్మన్ బూడిద మల్లేష్, సభ్యులు ఇందారపు వంశీకృష్ణ ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీల దాహార్తి తీర్చేందుకు నిమ్మరసం అందించారు. స్వర్గీయ మాజీ ఆంధ్ర ప్రదేశ్ శాసనసభ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాద రావు సేవలను స్మరించుకుని మంథని ఎమ్మెల్యే ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖల మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు నాయకత్వంలో పని చేస్తున్నామని తెలిపారు. దుద్దిళ్ల శ్రీధర్ బాబు అభిమానిగా తాడిచర్ల గ్రామంలో మండుతున్న ఎండల్లో పని నిమిత్తం బయటికి వెళ్తున్న ప్రజలందరికీ బూడిద దుర్గా వెంకట్ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా తాడిచర్ల గ్రామంలో నిమ్మరసం పంపిణీ కార్యక్రమం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ బూడిద మల్లేష్, ఇందారపు వంశీకృష్ణ, ఇందారపు ప్రమోద్ కుమార్, బందెల వరుణ్,ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## అంగారంగా వైభవంగా దుబ్బరాజేశ్వర స్వామి రథోత్సవం

**డప్పు చప్పుళ్లు డోలు వాయిద్యాలు కళాకారుల నాట్యాలతో మార్మోగిన రథోత్సవం**

బీరుపూర్ (సారంగాపూర్), మార్చి 10 (ప్రజాజ్యోతి): సారంగాపూర్ మండల్ పెంబట్ల శ్రీ దుబ్బరాజేశ్వర స్వామి జాతర బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం రోజున ఉదయం 10 గంటలకు స్వామివారిని రథోత్సవంపై ఊరేగింపారు. కళాకారులు డప్పు చప్పుళ్ళు డోలు వాయిద్యాలతో నాట్యం చేస్తూ శివనామాల స్మృతులతో శివసత్తుల పునాకాలతో మార్మోగిన జాతరలో రథోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కొబ్బరికాయలు భూకగుళాలు పండ్లు పూలు కుంకుమలతో కానుకలు ముడుపులతో భక్తజనం మొక్కలు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కోల జమున, జడ్పీటిసి మనోహర్ రెడ్డి, వైస్ ఎంపీపీ సోల్లు సురేందర్, ఈవో అడ్లూరి అనూష, ట్రస్టు పౌండర్ పోరండ్ల శంకరయ్య, వివిధ గ్రామాల ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

## వాణినగర్ ఆర్యవైశ్య కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం

**ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన జిల్లా గంగాధర్ ఆర్యవైశ్య సంఘు సభ్యులు**

జగిత్యాల టౌన్, మార్చి 10 (ప్రజాజ్యోతి): జగిత్యాల పట్టణంలోని వాణినగర్ లో ఏర్పాటు చేసిన జగిత్యాల పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్సీ టి జీవన్ రెడ్డి హాజరు కావడంతో ఎమ్మెల్సీ సమక్షంలో జిల్లా గంగాధర్ ప్రకాష్ విజయ్ బొల్లాపు బాపన్న ఆర్యవైశ్య సంఘ సభ్యులు మహిళలు తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో గిరి నాగభూషణం, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి, మాజీ కౌన్సిలర్ పిప్పరి అనిత శ్రీనివాస్, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కమాటల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# రంగినేని సుజాత మోహన్ చేస్తున్న కృషి అభినందనీయం

**మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ**
**రంగినేని ఎల్లమ్మ సాహిత్య పురస్కారాల ప్రధానం**

సిరిసిల్ల, మార్చి 10, (ప్రజాజ్యోతి): రంగినేని సుజాత మోహన్ రావు ఎడ్యుకేషనల్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ సిరిసిల్ల ఆధ్వర్యంలో రంగినేని ఎల్లమ్మ సాహిత్య పురస్కారం-2024 ప్రధానోత్సవ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. దీనికి విశిష్ట అతిథిగా లోకకవి అందెశ్రీ, ముఖ్య అతిథులుగా పురపాలక సంఘ అధ్యక్షురాలు జిందం కళ, ఈనాడు తెలంగాణ సంపాదకులు డీఎన్ ప్రసాద్, ప్రముఖ కవి జూకట జగన్నాథం హాజరయ్యారు. ఈ సందర్భంగా పురపాలక సంఘం అధ్యక్షురాలు జిందం కళ చక్రపాణి మాట్లాడుతూ రంగినేని సుజాత మోహన్ నిరాశ్రయులైన చిన్నారులను చేరదీసి వారికి చక్కని విద్యాబుద్ధులు నేర్పిస్తూ భావితరాలకు ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దుతూ పిల్లలందరికీ తల్లిదండ్రులు అయ్యారని అన్నారు. వయోవృద్ధులకు ఆశ్రయాన్ని అందిస్తూ వారందరికీ కుటుంబ సభ్యులు దరిలేని లోటును తీరుస్తూ, సమాజంలో ప్రత్యేకమైన గౌరవాన్ని కలిగి మార్గదర్శకంగా నిలుస్తున్నారని అన్నారు. 2001లో స్థాపించబడిన రంగనేనీ ట్రస్ట్ ద్వారా



ఇప్పటికి దాదాపు 1500 మంది చిన్నారులకు విద్యాబుద్ధులు నేర్పి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దారని అన్నారు. అంతేకాకుండా సమాజంపై అత్యంత ప్రభావితం చూపే సాహిత్య రంగాన్ని ప్రోత్సహిస్తూ కవులను రచయితలను గుర్తిస్తూ వారికి రంగినేని మోహన్ రావు తల్లి గారైన రంగినేని ఎల్లమ్మ పేరిట రంగినేని ఎల్లమ్మ సాహిత్య జాతీయ పురస్కారాన్ని 2005 నుండి నేటి వరకు కూడా విజయవంతంగా అందిస్తుండడం గొప్ప విషయమన్నారు. కవులను, రచయితలను ప్రోత్సహిస్తూ సాహిత్య అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారని కొనియాడారు. అందులో భాగంగా ఇప్పటివరకు 18 పురస్కారాలకు వివిధ కవులు రచయితలకు అందించారని గుర్తు చేశారు. ఈ సంవత్సరం 66 మంది కవుల రచనలను పరిశీలించి, రెప్పవాలని రాత్రి అనే కవితా సంపుటిని ఉత్తమమైనదిగా ఎంపిక చేసి, రచయిత వంశీకృష్ణకు 2024 రంగినేని ఎల్లమ్మ పురస్కారాన్ని అందించి, 25 వేల రూపాయల నగదును అందజేయడం అభినందనీయమని అన్నారు. ఇంతటి సాహిత్య సేవ చేస్తున్న రంగినేని సుజాత మోహన్ రావు దంపతులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం రచయిత వంశీకృష్ణ రంగినేని ఎల్లమ్మ పురస్కార- 2024కు ఎంపికైనందుకు అభినందించారు. భవిష్యత్తులో సమాజ హితం కోరుతూ, మరిన్ని మంచి మంచి రచనలు చేయాలని కోరుకున్నారు. అనంతరం పురస్కార గ్రహీతకు సన్మానం చేసి, రంగినేని ఎల్లమ్మ సాహిత్య పురస్కారాన్ని అందజేశారు.(ఈ కార్యక్రమంలో రంగినేని మోహన్ రావు, రంగినేని సుజాత, కవులు, రచయితలు, కన్వీనర్ మద్దికుంట లక్ష్మణ్, ట్రస్ట్ కోశాధికారి నవీన్ కుమార్, నారాయణ శర్మ, పుర ప్రముఖులు, కవులు కళాకారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి

**తర్గత రోడ్లతో ఆధునిక సౌకర్యాలు**
**ఎమ్మెల్యే విజయ రమణారావు**

సుల్తానాబాద్, మార్చ్ 10 ( ప్రజా జ్యోతి): గ్రామాల అభివృద్ధిపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. ఆదివారం సుల్తానాబాద్ మండలంలోని సాంబయ్య పల్లి గొల్లపల్లి నారాయణరావుపల్లి ఐతరాజు పల్లి గర్రెపల్లి నరసయ్య పల్లి కాట్నపల్లి కనుకుల రాముని పల్లి రేగడిమద్దికుంట లో సుడిగాలి పర్యటన చేపట్టి గ్రామాలలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేపట్టారు ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ఈ జీఎస్ నిధులతో గ్రామాలలో సిసి రోడ్ల నిర్మాణం చేపట్టి ఆధునిక సౌకర్యాల కల్పనకు కృషి చేస్తున్నామని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పరచడమే ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు మండలంలోని సాంబయ్య పల్లి గ్రామంలో 5 లక్షల రూపాయల ఎంజిఎన్ఆర్ఈజీఎస్ నిధులు తో సిసి ప్రారంభోత్సవం నిర్వహించారు గొల్లపల్లి



గ్రామంలో పెద్దమ్మ దేవాలయం వద్ద బోర్వెల్ మోటార్ 2 లక్షల రూపాయల సిడిపి నిధులతో ప్రారంభించినా అనంతరం 10 లక్షల రూపాయలతో సిసి రోడ్డు ను ప్రారంభించారు నారాయణరావుపల్లి గ్రామంలో 5 లక్షల రూపాయల సిసి రోడ్ ఐతరాజు పల్లి గ్రామంలో 20 లక్షల రూపాయలతో సీసీ గర్రెపల్లి గ్రామంలో ఎంజిఎన్ఆర్ ఈజీఎస్ డీఎం ఎఫ్టి నిధులు 15 లక్షలతో సిసి నిర్మాణం కు శంకుస్థాపన నరసయ్య పల్లి గ్రామంలో 20 లక్షల ఇజిఎస్ నిధులతో నిర్మించిన భవనాన్ని ప్రారంభించారు అలాగే గ్రామంలో ఐదు లక్షల రూపాయల ఈ జి ఎస్ నిధులతో సిసి రోడ్డు ను ప్రారంభోత్సవం చేశారు వీటితోపాటు కాట్నపల్లి కనుకుల రాముని పల్లి రేగడి మద్దికుంట గ్రామాలలో వివిధ అభివృద్ధి పనులకు శాసనసభ్యులు ప్రారంభోత్సవాలు నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేలు స్థానిక యువత కాంగ్రెస్ పార్టీ శ్రేణులు స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి మినుపాల స్వరూప ప్రకాష్ రావు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిలుక సతీష్ దన్నాయక్ దామోదర్ రావు, అమీరిశెట్టి రాజలింగం పన్నాల రాములు కల్లేపల్లి జానీ పులి అనూష బల్మూరి వెంకట రమణారావు గుజ్జేటి వెంకన్న బండారి రమేష్ ఉగాది సంపత్ రెడ్డి ఆనందరావు శేఖర్ శ్రీనివాస్ కాంగ్రెస్ యువ నాయకులు దాసరి సతీష్ అధికారులు తో పాటు తాజా మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మహిళలు యువత అధికారులు పెద్ద సంఖ్యలో పలువురు పాల్గొన్నారు

# హోంగార్డు సమస్యలని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలి

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు హోంగార్డుల విజ్ఞప్తి**

వేములవాడ, మార్చి 10, (ప్రజాజ్యోతి): హోంగార్డు సమస్యలని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు హోంగార్డులు ఆదివారం వినతి పత్రం అందజేశారు. తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 16 వేల పైచిలుకుమంది హోంగార్డులు శాంతి భద్రతల పరిరక్షణలో సమాజసేవలో ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు కరోనా లాంటి విపత్కర పరిస్థితులలో తమ ప్రాణాలు సైతం లెక్కచేయకుండా కానిస్టేబుల్ తో సమానంగా విధులు నిర్వహిస్తున్నప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం నుండి (టీఏ, డీఏ, హెచ్అర్ఏ, లీవ్స్, రిటైర్మెంట్ బేనఫిట్స్, నేచరల్ డెత్ బేనఫిట్స్) లాంటివి ఏవి మాకు కల్పించడం లేదు బందోబస్తు డ్యూటీలకు వెళ్ళినప్పుడు నెలవారి గౌరవ వేతనం నుండి ప్రయాణ ఖర్చులు తిండి ఖర్చులు పెట్టుకోవాల్సి వస్తుందని తెలిపారు. నగరంలో ఇంటి అద్దెలు చెల్లించలేక కుటుంబాల పోషణ భారం అవుతుందన్నారు. గతంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ హోంశాఖ కార్యదర్శి రాజీవ్ త్రివేది సారు కమిటీ ఆధ్వర్యంలో హోంగార్డుల సమస్యలపై పూర్తిస్థాయిలో అధ్యయనం చేసి స్పెషల్ పోలీస్ అసిస్టెంట్ 2017 న ఉత్తర్వులను రూపకల్పన చేయడం జరిగిందన్నారు. హోంగార్డుల ఆర్థిక స్థితిగతులను, పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని, పై ఉత్తర్వులను అమలు చేసి సంక్షేమానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.





## వాల్మీకి ఆవాసాన్ని సందర్శించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

జగిత్యాల టౌన్, మార్చి 10 (ప్రజాజ్యోతి): జగిత్యాల పట్టణంలోని దరూర్ క్యాంపులో ఉన్న వాల్మీకి అవాసాన్ని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సందర్శించారు. వాల్మీకి ఆవాసంకు సమకూర్చిన 5 లక్షల నిధులతో పాటు మరో 10 లక్షల రూపాయలు సమకూరుస్తానని ఎమ్మెల్సీ తెలిపారు. అనంతరం వాల్మీకి ఆవాసం నూతన భవనాన్ని పరిశీలించి నూతన భవనానికి కూడ నిధులు సమకూర్చేలా కృషి చేస్తారని జీవన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరి నాగభూషణం, టివి సూర్యం, వోద్నల రాజశేఖర్, సిపెల్లి రవీందర్, ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెసు పార్టీలో చేరిన నర్సింహులపల్లి తాజా మాజీ సర్పంచ్ రిక్కల ప్రభాకర్ గ్రామస్తులు

బీరుపూర్, మార్చి 10 (ప్రజాజ్యోతి): బీరుపూర్ మండల్ నర్సింహులపల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ రిక్కల ప్రభాకర్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. జగిత్యాలలో ఆదివారం రోజున పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి తన నివాసంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా జీవన్ రెడ్డి పార్టీ కండువా కప్పి కాంగ్రెసులోకి ఆహ్వానించారు. ప్రభాకర్ తో పాటు మాజీ ఉప సర్పంచ్ అవునూరి సత్తమ్మ, మాజీ వీఎస్ఎస్ చైర్మన్ ఎనుగంటి ప్రకాష్ యాదవ సంఘం అధ్యక్షుడు అన్నం రాజేందర్ గౌడ సంఘం అధ్యక్షుడు గంగాధరి ప్రభాకర్ తో పాటు 50 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ బలోపేతానికి సమష్టిగా కృషి చేస్తూ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయానికి సైనికుల్లా పని చేస్తామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మసర్తి రమేష్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చేరుపురి సుభాష్, మండల్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఖని కవయిత్రి కు అరుదైన సత్కారం

గోదావరిఖని, మార్చి 10 (ప్రజా జ్యోతి) గోదావరి ఖనికి చెందిన కవయిత్రి గౌరోజు అనూశ్రీ అరుదైన సత్కారం లభించింది.అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించు కొని వివిధ భాషల్లో సాహిత్య సేవ చేసిన కవులు, కవయిత్రులను భారత రాష్ట్రపతి సన్మానించారు.దీని లో భాగంగా హైదరాబాద్ రాష్ట్రపతి నిలయం నుంచి అనూశ్రీ ఆహ్వానం అందింది.ఆదివారం హైదరాబాద్ రాష్ట్రపతి నిలయంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ప్రతినిధి, అడ్మినిస్ట్రేటివ్ వింగ్ ఆఫీసర్ మిలాద్ మింగ్ అనూ శ్రీ సన్మానించారు.పూల మొక్క బహుకరించారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

**మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి**



జగిత్యాల టౌన్, మార్చి 10 (ప్రజాజ్యోతి): జగిత్యాల పట్టణంలోని టవర్ సర్కిల్ వద్ద మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ బైక్ ర్యాలీని ప్రారంభించారు. అనంతరం జ్యోతి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. కొత్త బస్టాండ్ పాత బస్టాండ్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. మహిళలు ధైర్యంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని దేశ స్థితిగతులు మార్చడంలో మహిళలు ప్రముఖ ప్రాత పోషిస్తున్నారని ఆమె పేర్కొన్నారు. రాణి రుద్రమాదేవి వీరనారి ఝాన్సీలక్ష్మిభాయి వంటి మహనీయులు కనబడుతారని తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో వీరోచిత ఉద్యమాన్ని నడిపించిన మల్లు స్వరాజ్యమూ ఇప్పటి తరానికి ఆదర్శప్రాయమని జ్యోతి అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ ఆకాశమే హద్దుగా మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా రాణిస్తున్నారని సమాజంలో తమకంటూ ఓ ప్రత్యేకత హోదాను గుర్తింపును తెచ్చుకుంటున్నారని అన్నారు. కీలక పదవుల్లోనూ రాణిస్తున్నారని రాజకీయంగానూ తమ ప్రతిభను నిరూపించుకుంటున్నారని తెలిపారు. మహిళలు ధైర్యంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తాటిపర్తి విజయలక్ష్మి, మాజీ కౌన్సిలర్ పిప్పరి అనిత, మహిళలు పాల్గొన్నారు.

### షుగర్ ఫ్యాక్టరీల రీఓపెనింగ్ ఘనత

# దివంగత మాజీ ఎమ్మెల్యే రాములు కే దక్కుతుంది

**మెట్ పల్లి మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి జ్యోతక్క**

మెట్ పల్లి ప్రతినిధి మార్చ్ 10 ( ప్రజా జ్యోతి) : షుగర్ ఫ్యాక్టరీ రీఓపెనింగ్ ఘనత దివంగత మాజీ ఎమ్మెల్యే దక్కుతుందని మెట్పల్లి మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి జ్యోతక్క పేర్కొన్నారు ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమెపాల్గొనిమాట్లాడారు. ముత్యంపేట సుగర్ ఫ్యాక్టరీని తెరిపించాలని కోరుతూ మెట్ పల్లి మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి రాములు ఆధ్వర్యంలో సంవత్సరం పైగా తన నివాసంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులతో అభిమానులతో కలిసి దీక్ష చేపట్టారన్నారు. ఎట్టకేలకు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే షుగర్ ఫ్యాక్టరీలు తెరిపిస్తామని ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఐటి శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో ఓ కమిటీని ఏర్పాటు చేశారు. ఇటీవల శ్రీధర్ బాబు ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ సందర్శించి రీఓపెన్ చేస్తామని ప్రకటించడంతో రైతులు ఆనందం వ్యక్తం చేశారన్నారు. కాగా ఈ టి ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీని పున ప్రారంభించడంలో మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి రాములు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దీక్ష కీలకపాత్ర పోషించడం తో ఆదివారం ఆయన భార్య కొమిరెడ్డి జ్యోతక్క తనయులు కరం కొమిరెడ్డి విజయ్ ఆజాద్ లు దీక్ష చేపట్టిన నాయకులకు రైతు సంఘాల నాయకులకు సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక చెక్కర కర్మాగారం తిరిగి ప్రారంభానికి పనులు మొదలు అవ్వడం ఎంతో సంతోషకరమని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు,ఫ్యాక్టరీ ప్రారంభానికి ఎంతో పోరాటం చేసిన మాజీ ఎమ్మెల్యే కోమిరెడ్డి రాములు లు కే ఈ ఘనతదక్కుతుందని ,రైతులు, నాయకులు వారి సూచనల మెరకు ప్రతి పోరాటం మొక్కవోని ఆత్మవిశ్వాసంతో పోరాటం చేశారని, ఆ కటోర పోరాటమే ఈ రోజు విజయానికి నంది అయ్యిందన్నారు.,ఫ్యాక్టరీ పున ప్రారంభ శుబసమయం లో కోమిరెడ్డి రాములు మన మధ్య లేనందుకు ఎంతో బాధగా ఉన్న , వారి చిరకాల స్వప్నం చెక్కర ఫ్యాక్టరీ ప్రారంభం అవుతున్నందుకు వారి అత్మశాంతిస్తుందని అన్నారు.ఫ్యాక్టరీ తెరిపించాలని పోరాటంలోమొట్టమొదటగా జైలుకు వెళ్లిన ఘనత కోమిరెడ్డి రాములు కే దక్కిందని, అయితే,2014 లో కాంగ్రెస్ పార్టీ అధికారం కోల్పోయిన తరువాత రాష్ట్రం లో కాంగ్రెస్ జెండా పట్టుకోవడానికి భయపడ్డ రోజుల్లో ఫ్యాక్టరీ ఓపెన్ చెయ్యాలని మొట్ట మొదటగా కోమిరెడ్డి రాములు ఆదేశాలమేరకు 5 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి చరిత్రలో నిలిచిన నాయకుడు అక్బర్ అని అన్నారు, ఎందరో రైతుల నాయకుల త్యాగాల ఫలితమే ఈ రో ఈ విజయం అని



అందుకే చెక్కర కర్మాగారం ప్రారంభించాలని పోరాటం చేసిన ప్రతి ఒక్కరికీఈ ఘనత దక్కుతుందని ,ఈరోజు వారందరికీ ఘనంగా సన్మానించు కున్నమని అన్నారు. అనంతరం లో పాల్గొన్న నాయకులకు చెరుకు రైతులకు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. మామిడి నారాయణరెడ్డి షుగర్ ఫ్యాక్టరీ రైతు నాయకుల అధ్యక్షుడు. రైతు నాయకులు కంది బుచ్చిరెడ్డి, ఖడ్గం గంగారెడ్డి, గురజాల రాజిరెడ్డి, బద్దం శ్రీనివాసరెడ్డి ,వాకిటి సత్యం రెడ్డి, కాటేపల్లి శ్రీనివాసరెడ్డి, అల్లూరి లింగారెడ్డి, చింతలపేట అంజిరెడ్డి, గుడిసెల నరసయ్య, కొమ్ముల చిన్నారెడ్డి ,ముత్యంరెడ్డి, తోట లక్ష్మారెడ్డి, తోట భీమయ్య, మోహన్ రెడ్డి, కట్ట మనోజ్, తేలు నరేష్, తేలు లక్ష్మి. తదితరులను సన్మానించడం జరిగింది.

## ఖని పూర్వ విద్యార్థులు గోల్డెన్ జూబ్లీ వేడుకలు

**50 ఏళ్ల తర్వాత కలుసుకున్న ప్రభుత్వ జూనియర్ కాలేజ్ విద్యార్థులు**



గోదావరిఖని, మార్చి 10 (ప్రజా జ్యోతి) వారు పదేళ్ల పాటు కలిసి చదువుకున్నారు.ఉన్నత చదువులకు ఇతర ప్రాంతాలకు వెళ్లారు.జీవితంలో స్థిరపడ్డారు.వివాహాలు చేసుకున్నారు.పిల్లలు ,మనుమలు, మనమరాళ్లతో హాయిగా ఉన్నారు.50 ఏళ్ళ తర్వాత తిరిగి కలుసుకున్నారు.గోదావరిఖని నెహ్రూ మెమోరియల్ జిల్లా పరిషత్ హై స్కూల్, ప్రభుత్వ జూనియర్ కళాశాల 1972-74 సంవత్సరం 10వ తరగతి చదువుకున్న విద్యార్థులు ఆదివారం గోదావరిఖని రెడ్డి భవన్ లో స్వర్ణోత్సవ సమ్మేళనం నిర్వహించారు. 50 ఏళ్ల తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.అనంతరం విద్యాబుద్ధులు నేర్పిన గురువులు కె రామ సుధాకర్ రాజు, పి రామకృష్ణా రావు, పీరయ్య, హేమలత లను శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించారు .జ్ఞాపికలు అందజేశారు.పూర్వ విద్యార్థులు డాక్టర్ నవీన్ కుమార్, నాగేంద్ర గుప్తా, ఎన్ రాములు, బండారి విజయ్ కుమార్, పుట్ట సాంబయ్య, జాన్ సామిల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సుమారు 30మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది

**ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

జగిత్యాల టౌన్, మార్చి 10 (ప్రజా జ్యోతి): జగిత్యాల జిల్లా కేంద్రంలోని దేవిశ్రీ గార్డెన్స్ లో ఆదివారం రోజున జిల్లా మహిళ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నారి న్యాయ సమ్మాన్ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్య



అతిథిగా హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేసి అన్నీ రంగాల్లో సముచిత స్థానం కల్పించడం జరుగుతుందని మహిళ అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు కట్టుబడి ఉంటుందని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో మహిళలకు ఉచిత ఆర్టీసి బస్సు ప్రయాణం అమలు చేయడం జరిగిందని రాష్ట్ర మహిళ సోదరీమణులకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ టి. విజయలక్ష్మి, శోభారాణి మహిళా ఆడపడుచులు పాల్గొన్నారు.

### మంత్రి పొన్నం ప్రభాకర్ ను ఘనంగా

## సన్మానించిన గౌడ సంఘ నాయకులు

మెట్ పల్లి ప్రతినిధి మార్చ్ 10 ( ప్రజా జ్యోతి) : ఉమ్మడి జిల్లా కరీంనగర్ లో జరిగిన గౌడ ఆత్మీయ సమ్మేళ కార్యక్రమంలో భాగంగా ఆదివారం మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, గౌడ సంఘ నాయ కులు పూదరి రాము గౌడ్ ,పల్లికొండ




శేఖర్ గౌడ్, దొమ్మటి నర్సగౌడ్, చిలివేరి నరేందర్ గౌడ్, పల్లి సత్యనారాయణ గౌడ్,ల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ గీత కార్మికుల కొరకు అహర్నిశలు శ్రమిస్తానని ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు. గౌడ కార్మికులకు పింఛన్ వచ్చే విధంగా ఏర్పాటు చేస్తానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా నలుమూలల నుండి గౌడ సంఘ నాయకులు భారీ ఎత్తున తరలివచ్చి ఈ సన్మాన సభలో పాల్గొన్నారు.

## మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి

ముస్తాబాద్ మార్చి 10 ( ప్రజాజ్యోతి) రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం నామాపూర్ గ్రామంలోని శ్రీరేణుకా మాత ఆలయం నుండి శ్రీమల్లికార్జున స్వామి దేవాలయం వరకు సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్ర



మాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జడ్పిటిసి గుండం నరసయ్య కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి గ్రామస్తులతో కలిసి శంకుస్థాపన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం నుండి శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయం వరకు ఎన్ఆర్ఈజీఎస్ 10 లక్షల నిధులతో మెట్ల నిర్మాణ పనులు చేపడుతున్నట్లు వెల్లడించారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత 100 రోజులు పూర్తికాకముందుకే అన్ని గ్రామాలలో అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గుండం నరసయ్య, ఎంపిటిసి దేవేందర్,మాజీ ఏఎంసీ చైర్మన్ అంజన్ రావు, ఆలయ కమిటీ చైర్మన్ రాజయ్య,సత్యం,కాంగ్రెస్ నాయకులు ఉచ్చిడి బాల్రెడ్డి, సుధాకర్ రావు,దేవయ్య, కొండమ్ రాజిరెడ్డి,బాల్ రాజు, ఎల్లం,శ్రీనివాస్,ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి నాయకులు వడ్డేపల్లి రాంచందర్ కి సన్మానం

జ్యోతి నగర్ ,(ప్రజా జ్యోతి), మార్చ్ 10: జాతీయ ఎస్.సి కమీషన్ మెంబర్ గా నియమితులైన బిజేపి సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాంచందర్ ను బిజేపి రామగుండం నియోజకవర్గం ఇంచార్జి కందుల సంధ్యారాణి మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజేపి నాయకులు తోట కుమారస్వామి,కందుల పొచం,సత్యనారాయణ రెడ్డి,సాగర్ రాజు,జక్కుల ప్రవీణ్,ఓదెల సుమంత్, శోభారాణి,పద్మ తదితరులు పాల్గొన్నారు.

## చెరువులో మత్స్యకారుల చేపల వేట



సిరిసిల్ల, మార్చి 10, (ప్రజాజ్యోతి): ఎల్లారెడ్డిపేట మండలం తిమ్మాపూర్ గ్రామంలోని కుడుకుంట్ల చెరువులో ఆదివారం మత్స్యకారుల చేపల వేటతో సందడి నెలకొంది. గత కొన్ని రోజులుగా మత్స్యకారులు చెరువులో చేపలు వేసి, ఆరు నెలలకు ఒకసారి మత్స్యకారులు భారీ సంఖ్యలో చెరువులో చేపలు పట్టడానికి తరలివెళ్తారు. చేతికి చిక్కిన చేపలు ఒక్కోక్కటి దాదాపు 10 కిలోల బరువు ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మత్స్యకారులు పాల్గొన్నారు

## సావిత్రిబాయి పూలే 127వ వర్ధంతి వేడుకలు



గంభీరావుపేట మార్చ్ 10 (ప్రజా జ్యోతి ): గంభీరావుపేట మండల కేంద్రంలో పాటీ రాజం విగ్రహం వద్ద తెలంగాణ మాల మహానాడు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తెలంగాణ మాల మహానాడు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం మాట్లాడుతూ. సావిత్రిబాయి పూలే 1831 జనవరి 3 న జన్మించారు.భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి. ఆమె నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసారు. ముఖ్య నాయకుడు వికలాంగుల హక్కుల సమితి రాష్ట్ర నాయకులు చేని వెంకటస్వామి మాట్లాడుతూ ఆమె చేసిన సేవలు కొనియాడారు ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన ఆమె, తన భర్తతో కలసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించింది. బడుగు బలహీన వర్గాల కోసం కుల వ్యవస్థకు వ్యతిరేకంగా మహిళల హక్కుల కోసం అనేక పోరాటాలు చేసిన సావిత్రిబాయి పూలే ఆశయాలను కొనసాగించాలని కొనియాడారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దోసల ప్రేమ్ కుమార్ జిల్లా అధికార ప్రతినిధి పిట్ల రఘు మాల మహానాడు మండల అధ్యక్షులు లక్కం బాబు నాందేడ్ మనోజ్ కుమార్ దోసల రామచంద్రం దుబాసి నాంపల్లి ఎడ్ల రాజు మహిళా నాయకురాలు బరిగెల మౌనిక బిట్ల లాస్య టేకుమల్ల సాహిత్య టేకుమల్ల భావన టేకుమల్ల లక్కీ తదితరులు పాల్గొన్నారు.

# ఖనిలో రూ.6.5కోట్లతో అభివృద్ధి పనులు

**శంకుస్థాపన చేసిన రామగుండం ఎమ్మెల్యే**
**త్వరలో నిరు పేద లకు ఇందిరమ్మ ఇండ్లు**



గోదావరిఖని, మార్చి 10 (ప్రజా జ్యోతి) రామగుండం కార్పొరేషన్ లో రూ.6.5కోట్లతో వివిధ అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయి.ఆదివారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలోజరిగిన కార్యక్రమానికి రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ హాజరై అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామగుండం అభివృద్దే తన లక్ష్యమన్నారు. పెండింగ్ లో ఉన్న బకాయిలను రామగుండం కార్పొరేషన్ కు అలాగే నియోజకవర్గానికి ఆయా సంభంధిత శాఖల అధికారులతో మాట్లాడి నిధులను రాబట్టినట్లు తెలిపారు. ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ ఈరోజు పలు డివిజన్ల వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు పట్టణ ప్రగతి, డి.ఎం.ఫ్.టి , 15వ ఆర్థిక సంఘం నిధులతో పాటుగా, సిడిపి నిధులు రూ.6.5 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసినట్లు చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల పథకాలను అమలు చేస్తున్నామని పేదలకు ఆరోగ్య బీమా రూ.10 లక్షలతో పాటు 500 కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు, ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తున్నామని వెల్లడించారు. అలాగే రేపటినుండి ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇంటి పథకం ప్రారంభించబోతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కార్పొరేషన్ మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ తో పాటు రామగుండం కార్పొరేషన్ కమిషనర్, కాంగ్రెస్ పార్టీ నాయకులతో పాటు కార్యకర్తలు ఆయా విభాగాల అధికారులు, అధ్యక్షులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డులు లేక పథకాలకు పేదలు దూరం





**ముందుగా రేషన్ కార్డులు ఇవ్వండి**

కాల్వశ్రీరాంపూర్ ,(ప్రజా జ్యోతి), మార్చి 10: రాష్ట్ర ప్రభుత్వం పలు రకాల పథకాలు ప్రవేశపెడుతున్న వాటినీ పొందేందుకు రేషన్ కార్డు కావాలి అనడంతో ఆ రేషన్ కార్డు లేక పేదలు ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలకు దూరం కావాల్సి వస్తుందని రేషన్ కార్డు లేని పేదలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు రాష్ట్ర ప్రభుత్వం పేదలను ఆదుకునేందుకు ఇందిరమ్మ ఇండ్లు తదితర పథకాలను ప్రవేశపెడుతుంది ఆ పథకాలకు రేషన్ కార్డు ఉన్నపేదలకు వర్తింపజేస్తుంది కానీ రేషన్ కార్డులేకపోవడంతో ఆ పథకాలకు పేదలుదూరంగా ఉండవలసి వస్తుందని వాపోతున్నారు గత టిఆర్ఎస్ ప్రభుత్వంరేషన్ కార్డు ఇవ్వలేదు ఈ ప్రభుత్వమైనా రేషన్ కార్డు లేని పేదలను గుర్తించి వెంటనే రేషన్ కార్డులు ఇచ్చి ప్రభుత్వ పథకాలను వర్తింపజేయాలని పలువురు గత ప్రభుత్వం రేషన్ కార్డుల ఊసేతే లేదని పలువురు వాపోతున్నారు లేనిపక్షంలో ఆధార్ కార్డు వెసులుబాటు కల్పించాలని కార్డు లేని పేదలు కోరుతున్నారు

## బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే వర్ధంతి



వేములవాడ, మార్చి 10, (ప్రజాజ్యోతి): వేములవాడ పట్టణంలో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బత్తుల మహేందర్ యాదవ్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 127 వర్ధంతిని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్ర పటానికి పూల మాలలు వేసి, నివాలర్పించారు. అనగారిన వర్గాలకు దారి చూపిన మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని, ఆ రోజుల్లోమహిళలను చైతన్యవంతులు చేసే దిశగా స్కూల్లో ఏర్పాటుచేసి విద్య ద్వారానే అందరికీ న్యాయం జరుగుతుందని తన జీవితం త్యాగం చేసిన మహోన్నతమైన గొప్ప సంఘసంస్కర్త అని కొనియాడారు. ఆమె జీవితం ఆదర్శప్రాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు మైలారం రాము, అంబటి చంద్రశేఖర్ యాదవ్, లిక్కిడి రమేష్, సముద్రాల శ్రీనివాస్, పడిగెల నరేష్, దయ్యాల రాజశేఖర్, సాయి కృష్ణ, శ్రీనివాస్ తదితరులు బిసి నాయకులు పాల్గొన్నారు.

## కరీంనగర్ ఎంపీగా వినోద్ కుమార్ ను గెలిపించండి



**బీఆర్ఎస్వీ, బీఆర్ఎస్ వై నాయకుల డప్పు చాటింపు కార్యక్రమం**
**ఈనెల 12న నిర్వహించే బహిరంగ సభకు ప్రజలు తరలిరావాలి**

కరీంనగర్, మార్చి 10, (ప్రజాజ్యోతి): కరీంనగర్ లో ఈనెల 12న నిర్వహించే కరీంనగర్ కదనభేరి కార్యక్రమంలో ప్రజలంతా భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని, కరీంనగర్ ఎంపీగా బోయినిపల్లి వినోద్ కుమార్ ని గెలిపించాలని బీఆర్ఎస్వీ, బీఆర్ఎస్ వై నాయకులు కరీంనగర్ తెలంగాణ చౌక్ లో డప్పు చాటింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ కరీంనగర్ పట్టణ అధ్యక్షుడు చల్ల హరిశంకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం 14 ఏళ్ళు సుదీర్ఘ పోరాటం చేసి, కోట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ తొలిముఖ్యమంత్రి కేసీఆర్ గారు దేశంలో అభివృద్ధి లో అగ్రగామిగా నిలిపారని పేర్కొన్నారు. రైతుబంధు, రైతుభీమా పథకాలతో పాటు కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి కోటి ఎకరాలకు సాగు నీళ్లు ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. కరీంనగర్ అభివృద్ధి కోసం ఐదేళ్లలో బండి సంజయ్ ఎంపీగా గెలిచి నయాపైసా అభివృద్ధి చేయలేదని అన్నారు. ఈ సారి పార్లమెంట్ ఎన్నికల్లో బోయినిపల్లి వినోద్ కుమార్ గారు ఎంపీగా గెలవడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఏనుగు రవిందర్ రెడ్డి, పొన్నం అనీల్ గౌడ్, జక్కుల నాగరాజు యాదవ్, తిరుపతి నాయక్, శ్రీనాథ్ గౌడ్, ద్వావ మధుసూదన్ రెడ్డి, కేంసారం తిరుపతి, దూలం సంపత్ గౌడ్ ,వెంకట్, హరీష్, పర్శరాం, రవినాయక్, రాజునాయక్, సత్తినేని శ్రీనివాస్, అజయ్ గౌడ్,సాకేత్,మహేందర్,రాజశేఖర్, వేణు, మోహన్, ఓంకార్, సాయికృష్ణ, శ్రీను, శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.





## వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

- **సమాజానికి ఉత్తమ సేవలు అందించిన మహిళలకు సన్మానం**
- **అధ్యక్షులు మురికి పూర్ణిమ**

జమ్మికుంట,మార్చి 10 (ప్రజా జ్యోతి): జమ్మికుంట పట్టణంలోని స్థానిక గీతా భవన్ పంక్షన్ హాల్ లో వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలు వాసవి వనిత క్లబ్ అధ్యక్షులు మురికి పూర్ణిమ ఆధ్వర్యంలో అట్టహాసంగా నిర్వహించారు.. ఈ సందర్భంగా మురికి పూర్ణిమ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని కొనియాడారు... స్త్రీలు ప్రతి కష్టాన్ని ధైర్యంగా ఎదుర్కుంటూ ముందుకు సాగాలని హితవు పలికారు.అనంతరం హాజరైన మహిళలకు వివిధ రకాలైన ఆటల పోటీలు నిర్వహించారు.. సమాజానికి ఉత్తమ సేవలు అందించిన మహిళలను సన్మానించారు..ఇందులో భాగంగా వావిలాల కు చెందిన డాక్టర్ హేమలత,వికారాబాద్ ప్రవచన రత్న బిరుదాంకితురాలు కొత్తూరు జయశ్రీ, గీతా ప్రచారకురాలు విశ్వహిందూ పరిషత్ జిల్లా మాతృ శక్తి సంయోజక భాగ్యలక్ష్మి, ఫార్మర్ ఆర్గానిక్ ఫార్మింగ్ ఆదర్శ రైతు అవార్డు గ్రహీత స్వరూప, కొత్తపల్లి డాక్టర్ వాణి, పెళ్లి అరుణాదేవి, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ గవర్నర్ డాక్టర్ జంధ్యం మాధవి, ఆదర్శ రైతు ఆస్కార్ అవార్డు గ్రహీత, వాసవి వనిత క్లబ్ సెక్రటరీ యాంసాని భాగ్యలక్ష్మి, ట్రెజరర్ మాడిశెట్టి రేవతి, గర్రెపల్లి అరుణాదేవి పాల్గొన్నారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఘన సన్మానం

కరీంనగర్, మార్చి 10, (ప్రజాజ్యోతి): కరీంనగర్ బొమ్మకల్ బైపాస్ రోడ్ లోని వీ కన్వెన్షన్ హాల్లో ఆదివారం ఉమ్మడి కరీంనగర్ జిల్లా గౌడ సంఘాల ఆధ్వర్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను ఘనంగా సన్మానించారు. అదేవిధంగా గౌడ సోదరుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి హాజరయ్యారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుంచి వేలాదిమంది గీతా కార్మికులు, సంఘం సభ్యులు తరలివచ్చారు. ఆదర్శ ఎండీ బూరుగు సత్యనారాయణ గౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాజీ మంత్రి రాజేశం గౌడ్, మాజీ ఎమ్మెల్యే కోడూరి సత్యనారాయణ గౌడ్, బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్, నాయకులు పల్లె లక్ష్మణ్ గౌడ్, రాచకొండ తిరుపతి గౌడ్, రిటైర్డ్ డిసిపి సుదర్శన్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, చంద్రశేఖర్ గౌడ్ చక్రధర్ గౌడ్, పొన్నం సత్యం, సుధ గోని లక్ష్మీనారాయణ గౌడ్, పొన్నం శ్రీనివాస్, బత్తిని శ్రీనివాస్ గౌడ్, మాచర్ల అంజయ్య, మాచర్ల ప్రసాద్, కోట రవి, దేశిని కోటి, వివిధ జిల్లాల నాయకులు, ప్రతినిధులు గీతా కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## అంగరంగ వైభవంగా రాజరాజేశ్వర నాగాలయ రథోత్సవం

రాయికల్, మార్చి 10 (ప్రజాజ్యోతి) : రాయికల్ మండలంలోని శ్రీ రాజ రాజేశ్వర నాగాలయంలో గత మూడు రోజులుగా జరుగుతున్న మహా శివరాత్రి వేడుకలు నేటితో ముగిశాయి. రథం ముందు ఉత్సవ విగ్రహాలను ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బ్రాహ్మహోత్తముల వేదమంత్రాల ఉచ్చరణ సాక్షిగా ధమరుకనాథలతో వాయిద్యాల నడుమ శివ సత్తులు శివాలెత్తగా భక్తులు నిమయ నిష్ఠలతో రథాన్ని తాళ్లతో లాగగా ఆలయం చుట్టూ రథోత్సవ వేడుక కనుల పండువుగా జరిగింది. వేలాదిమంది భక్తులు స్వామివారి రథం చుట్టూ చేరి ఓం నమ శ్శివాయ అనే నాదాలతో ఆలయ ప్రాంగణం మారు మ్రోగింది. పరమశివుడు పరవశించగా ఆలయం చుట్టూ తిరిగి గుడి ముందు రథాన్ని ఉంచి ఉత్సవ విగ్రహాలను సన్నాయి వాయిద్యాల మధ్య ఆలయంలోకి తీసుకెళ్ళి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా ఉదయం నుండి అన్నదానం కార్యక్రమం నిర్వహించగా ఓడ్డెర కాలనీ గ్రామపంచాయతీ నుండి అధిక సంఖ్యలో భక్తులు బద్ది పోచమ్మకు మొక్కలు తీర్చుకున్నారు. ఆలయం చుట్టూ అనేక బొమ్మల, తినుబండారాల దుకాణ సముదాయాలు జనంతో నిండాయి. సబ్ ఇన్స్ పెక్టర్ అజయ్ ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించారు. వైద్యశాఖ వారు ముందస్తుగా భక్తుల అవసరాల రీత్యా అందుబాటులో ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో విక్రమ్ గౌడ్, చైర్మన్ దానవెని రాము, మాద జల, బోదాసు రాజారెడ్డి, నర్సారెడ్డి, ఏనుగు నాగిరెడ్డి, ముక్కెర ముత్యం, బొంగొని భూమా గౌడ్, చెరుకు రాజేశ్వర శర్మలతో పాటు ఎంపిటిసి మందుల శ్రీనివాస్, మాజీ తాజా సర్పంచ్ బత్తిని రాజేశం, జక్కుల చంద్ర శేఖర్, మండ రమేష్, బెక్కం తిరుపతి, నాయకులు మన్నేగుండ్ల నర్సయ్య, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షునిగా వి బి మహర్షి




మెట్ పల్లి ప్రతినిధి మార్చ్ 10 ( ప్రజా జ్యోతి) : జగిత్యాల జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం మెట్ పల్లి పట్టణంలోని నిఖిల్ భారత్ కాన్వెంట్ హై స్కూల్ లో జిల్లా జనరల్ బాడీ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సభ్యులందరూ కలిసి ఏకగ్రీవంగా జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షుని గా వి బి మహర్షి ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ముఖ్య సలహాదారుగా ఆల్ రౌండర్ గంగాధర్ ను ఎన్నుకోవడం జరిగింది. జిల్లా కార్యవర్గ సభ్యులుగా క్రీడా ఉపాధ్యాయులు ఎస్ శ్రీలత. ఎ. భవాని. ఎం బానేస్ ఎన్నుకోవడం జరిగింది .జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షున్నిసన్మానించడం జరిగింది. నూతన అధ్యక్షులుగా ఎన్నికైన వి బి మహర్షి మాట్లాడుతూ సంఘ సభ్యులకు క్రీడాకారులకు ఎల్లవేళలా నా వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని జిల్లా క్రీడాభివృద్ధికి తోడ్పడుగా ఉంటానన్నారు. మారుమూల గ్రామాల నుండి క్రీడాకారులు స్ఫూర్తితో ముందుండేలా కృషి చేస్తానని అన్నారు .ఈ కార్యక్రమంలో జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఏలేటి ముత్తయ్య రెడ్డి , కోశాధికారి బి కొమురయ్య, జిల్లా ఉపాధ్యక్షులు ఎడ్ల పురం అంజయ్య ,గజల్లి రామదాస్, కార్యవర్గ సభ్యులు ఎస్ శ్రీలత భవాని, కార్తీక్, బానిష్, ప్రశాంత్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీల మాటలు నమ్మి మోసపోవద్దు: బండి సంజయ్

మల్యాల, మార్చి 10 (ప్రజాజ్యోతి) : ప్రజాహిత యాత్ర రెండో విడతలో భాగంగా మల్యాల మండలం లోని కరీంనగర్ ఎంపీ,మాజీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ పాల్గొన్నారు.తాటిపెల్లి గ్రామంలో ఉదయం స్థానిక ఆలయంలోని ఆంజనేయ స్వామిని దర్శించుకొని వివేకానంద విగ్రహం వద్ద ఉన్న భారతీయ జనతా పార్టీ జెండా ఆవిష్కరించి ప్రారంభమై,కొంపల్లి,లంబాడిపెల్లి, తక్కలపెల్లి, మ్యాడంపెల్లి,మల్యాల,మద్దుట్ల,పోతారం గ్రామాల మీదుగా ప్రజాహిత యాత్ర కొనసాగింది.మల్యాల మండల కేంద్రంలో బండి సంజయ్ మాట్లాడుతూ ప్రపంచంలో దేశాలతో పోటీపడుతూ దేశ అభివృద్ధికి, ఉగ్రవాద అల్లర్లు జరగకుండా ప్రశాంతంగా ప్రజలు ఉండాలంటే గల్లీలో ఎవరైనా సరే ఢిల్లీలో మోదీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం మూడవసారి కేంద్రంలో అధికారంలో ఉండేలా ప్రజలు ఆశీర్వదించాలని కోరారు.ఉపాధి హామీ,ఫ్రీ రేషన్ బియ్యం,రహదారుల నిర్మాణం,రాష్ట్రం ప్రభుత్వం చేసిన పనులలో కేంద్ర యొక్క వాటా ధనం గురించి ఆయన ప్రజలకు వివరించారు.కేంద్రంలో మోడీ ఉంటేనే దేశం రామరాజ్యంగా వీరాజిల్లుతుందని అయోధ్యలో రామ మందిరంలో ప్రతి ఒక్కరిని భాగస్వాములు చేసి ఎన్నో ఏళ్ల కల నెరవేర్చాలని తెలిపారు. కరోనా మహమ్మారి సమయంలో ఉచిత వ్యాక్సిన్ ఉచిత రేషన్ ఇచ్చి దేశ ప్రజలకు అండగా నిలిచా



రని తెలిపారు.

**కాంగ్రెస్ ఆరు గ్యారంటీల ఆమలు ఎప్పుడు?**

10 ఏళ్ల కెసిఆర్ కుటుంబ పాలనలో ప్రజలు అన్ని రంగాల్లో మోసపోయారని కొట్లాడి వారి నిజ స్వరూపాలను ప్రజలకు బహిర్గతం చేస్తే కాంగ్రెస్ ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను మోసం చేసి అధికారాన్ని చేజిక్కించుకొని గ్యారెంటీల అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తోందని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే గ్యారెంటీలో అమలు చేస్తానని వచ్చాక 100 రోజులలో పూర్తి చేస్తామని చెప్పి సుమారుగా 80 రోజులు గడిచాయని కొద్ది రోజుల్లో ఎంపీ ఎలక్షన్ కోడ్ రానునూ తరుణంలో దానిని సాకు చూపి గ్యారెంటీల అమలు వాయిదా వేసి మోసం చేస్తుందని తెలిపారు.చిత్తశుద్ధి ఉంటే జరగబోయే మంత్రివర్గ సమావేశంలో మహిళకు 2500 రూ,4000రూ పెన్షన్,రైతులకు 2 లక్షల రుణమాఫీకి,కౌలు రైతులకు ఏడాదికి 15 వేల రూ బోనస్ ఇస్తాము అని అన్న మాటను జీవో విడుదలకే పరిమితం చేయకుండా అమలుకు అవసరమైన నిధులను విడుదల చేసి 6 గ్యారంటీలు అమలయ్యేటట్టుగా చేయాలన్నారు.

**కెసిఆర్ కుటుంబ పాలనలో ఆగమాగం**

కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ కెసిఆర్ కుటుంబం మాత్రమే బాగుపడిందని ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చి నెరవేర్చలేదని, పథకాలలో ప్రాజెక్టులలో అవినీతి,నిరుద్యోగులను ఉద్యోగాలు ఇవ్వకుండా మోసం చేసిందని,,కెసిఆర్ మాటల మట్టుకే ఆలయాల అభివృద్ధి అనీ వేములవాడకు ఏటా 100 కోట్లు కొండగట్టుకు 600 కోట్లు ఏమయ్యాయని ఆయన ప్రశ్నించారు.కేంద్ర ప్రభుత్వం నుండి వేములవాడకు దూప దీప నైవేద్యాల నిధులు వచ్చేలా చేద్దాం అంటే అప్పటి రాష్ట్ర ప్రభుత్వం నుండి అనుమతి ఇవ్వలేదని ఆయన అన్నారు. ప్రజలు కాంగ్రెస్ బిఆర్ఎస్ చెప్పే మాటలకు మోసపోవద్దని రాబోయే పార్లమెంట్ ఎలక్షన్లో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి తనను ఎంపీగా గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ రావు,మాజీ ఎమ్మెల్యే శోభ,జిల్లా మండల పార్టీ నాయకులు,కార్యకర్తల, ప్రజలు పాల్గొన్నారు.

# మహిళా సదస్సు ని విజయవంతం చేయండి



జమ్మికుంట, మార్చి10( ప్రజా జ్యోతి): అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మార్చి11న హైదరాబాద్ నాంపల్లిలోని తెలంగాణ జన సమితి కార్యలయంలో నిర్వహించే మహిళా ఉపాధి అవకాశాలు సాధికారత సదస్సును విజయవంతం చేయాలని తెలంగాణ మహిళా జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరికిల్ల స్రవంతి కోరారు.ఆదివారం రోజు పత్రికా ప్రకటన లో భాగంగా వారు మాట్లాడుతూ మహిళల హక్కుల సాధన కోసం మహిళా జన సమితి ఆధ్వర్యంలో జరిగే మహిళా సదస్సుని పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా మహిళలను కోరారు.కుటుంబ వ్యవస్థను చిన్నాభిన్నం చేస్తున్న మధ్యపానాన్ని నిషేదించుకునే అధికారం గ్రామ పంచాయితీలకు ఉండేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు.57 ఏళ్లు సంవత్సరాలు నిండిన మహిళలకు వెంటనే ఆసరా పించన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. మహిళలకు కావల్సిన హక్కులను సాధించేందుకే ఈ సదస్సు నిర్వహిస్తున్నామని,మహిళలందరూ అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు.



## విరాట్ విశ్వకర్మ సొసైటీ సంగ కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నిక

### అధ్యక్షులుగా మునిగంటి వెంకటేశ్వర్లు ఎన్నిక ఉపాధ్యక్షులుగా చెనుమల్ల సంజీవ్ కుమార్

జమ్మికుంట, మార్చి 10 ( ప్రజా జ్యోతి) : జమ్మికుంట పట్టణంలో విరాట్ విశ్వకర్మ ప్రాథమిక విశ్వబ్రాహ్మణ కో ఆపరేటివ్ సొసైటీ సంఘం కార్యవర్గ సభ్యుల ఎన్నికలు నిర్వహించారు.ఎన్నికల అధికారి తిరుమల్ అధ్వర్యంలో ఎన్నికలు జరిగాయి. కార్యవర్గ సభ్యులుగా 15 ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గం జమ్మికుంట పట్టణంలో గాయత్రి బ్యాంకు ఎదురుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సహకార సంఘాల కార్పొరేషన్ లిమిటెడ్ హైదరాబాద్ కు అనుబంధం ప్రాథమిక విశ్వబ్రాహ్మణ సహకార సంఘం ఎన్నికలు నిర్వహించారు... ఎన్నికల్లో పదిహేను మంది సభ్యులలో ఏడుగురు నామినేషన్ వేయగా ఏడుగురు డైరెక్టర్లు గా ఎన్నికైయ్యారు..అధ్యక్షులుగా మునిగంటి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా చెనుమల్ల సంజీవ్ కుమార్, కార్యదర్శిగా కాసుల కిరణ్ కుమార్, డైరెక్టర్లు గా కటుకోజ్వల సదానందం, కందుకూరి వెంకటేశ్వర్లు, విజయగిరి సురేష్, శ్రీరామోజు రాజేంద్రప్రసాద్ ఎన్నికైనారు. వీరికి ఎన్నికల అధికారి ధ్రువీకరణ పత్రాలను అందజేశారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మ ప్రాథమిక సహకార సంఘాల అభివృద్ధి సంక్షేమ సమైక్య రాష్ట్ర అధ్యక్షులు జిల్లా అధ్యక్షులు తొవిటి సదానంద చారి, రాష్ట్ర ఉపాధ్యక్షులు మాటూరి విద్యాసాగర్, జిల్లా ఉపాధ్యక్షులు వెలిశాల రమేష్, జిల్లా కోశాధికారి కట్ట వెంకటాచారి సహయ కార్యదర్శిలు కందుకూరి శ్రీనివాసు చంద్రగిరి వేణు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం కార్యవర్గ సభ్యులు శ్రీరామోజు సత్యనారాయణ, దేవరకొండ శ్రీనివాస్, కాసుల భాస్కర్, శ్రీరామోజు సురేష్, కటుకోజ్వల నాగరాజు, గాడి పెల్లి సతీష్ కుమార్, కొదురు పాక హరిప్రసాద్, కందుకూరి శ్రీనివాస్, సహకార సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



# గంభీరావుపేట మండల బీ.ఆర్.ఎస్ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశానికి హాజరైన మాజీ మంత్రి కేటీఆర్

గంభీరావుపేట మార్చ్ 10 ( ప్రజా జ్యోతి): గంభీరావుపేట మండల కేంద్రంలో నిర్వహించిన బీ.ఆర్.ఎస్ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశానికి హాజరైన మాజీ మంత్రి కేటీఆర్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. కేటీఆర్.తుమ్మిడి, బమ్మిడి చేసి అడ్డగోలుగా అబద్ధాలు చెప్పి 420 హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది.సీఎం మెడల పేగులు వేసుకుంటా అని అంటున్నాడు బోటి పోగులు కొడుతున్నాడా ఇప్పటి నుండి రేవంత్ రెడ్డి పేరు పొంగనాల రేవంత్ రెడ్డి అని అన్నారు. సీఎం నువ్వు మోగినివైతే ఇవ్వాళ జివో తీసి రైతులకు, పెంచిన పెన్షన్లు, రైతు బంధు ఇవ్వు 500 బోనస్ ఇవ్వు. పార్లమెంట్ ఎన్నికలు అయ్యాకా కాంగ్రెస్ పార్టీ కి వెన్నుపోటు పొడిచిన బిజెపిలో చేరుతాడు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాదు అని బిజెపికి వత్తాసు పలుకుతున్నాడు. అని అన్నారు.ఇపుడు ఉన్నది కాంగ్రెస్ పార్టీ కాదు సగం బిజెపి సగం కాంగ్రెస్ పార్టీ. బండి సంజయ్ నీ ఐదు సంవత్సరాలు ఎట్లా బరించినారో కానీ అతను మాత్రం కరీంనగర్ కు గుది బండ సంజయ్. అన్నారు.గంభీరావుపేట కు 24 గంటల నీళ్లు ఉండాలని కెసిఆర్ చిరకాల కోరిక, ఎగువ మానేరు నర్మాల ప్రాజెక్ట్ లో నిత్యం నీళ్లు ఉండేవి ఇప్పుడు

**12 న సభను విజయవంతం చేయాలి**

అందులో నీళ్లు ఉన్నాయా....? ఎర్రటి ఎండల్లో కూడా కాళేశ్వరం లో రోజుకు ఐదు వేల క్యూసెక్కుల నీళ్లు సముద్రం పాలువుతున్నయి.కెసిఆర్ సీఎం అయితే అవి ఒడిసి పట్టి నీళ్లు ఎత్తిపోసెల ఇంజనీర్లు కృషి చేశారు.సీఎం చిత్త శుద్ధి ఉంటే కాళేశ్వరం రిపేర్ చేపించి నీళ్లు ఇవ్వు.ప్రజా సమస్యలు కొరకు గొంతు విప్పుతాం కాంగ్రెస్ పార్టీ భరతం పాడుతాం.100 రోజుల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలి చేయకుంటే ప్రజలు మి వీపులు పగల గొడుతారు.కరీంనగర్ పార్లమెంటు కథన భేరి సభ పై కుట్రలు పన్నుతున్నారు. పొలాలు ఎండి పోతే బోనస్ ఇవ్వకుండా కుట్రలు చేస్తున్నాడు ఎండిన పంటలకు 10 వేయాలా బోనస్ ఇచ్చి రైతులను ఆదుకోవాలని బిఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తునం అన్నారు. కరీంనగర్ లో 12న జరిగే సభ విజయవంత చేయాలని కోరారు. వారితో పాటు ఈ కార్యక్రమంలో టేస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్, జెడ్పి చైర్ పర్సన్ అరుణ, టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, మండలం అధ్యక్షులు వెంకటస్వామి, వివిధ స్థాయి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





## భాషా పండితులకు పదోన్నతులు కల్పించాలి

రాయికల్, మార్చి 10 (ప్రజాజ్యోతి) : భాషా పండితుల ఆత్మీయ సమ్మేళనం నూతన ప్రభుత్వానికి అభినందన సభ కార్యక్రమాన్ని భాషా పండితుల పక్షాన హైదరాబాద్ గాంధీ భవన్ ప్రకాశం హాలులో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమ ప్రత్యేక ఆహ్వానితులు టిపిసిసి అధికార ప్రతినిధి, మ్యానిఫెస్టో కమిటి సభ్యులు గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి, సభ అధ్యక్షులు యండి అబ్దుల్లాకు రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు జగిత్యాల జిల్లా శాఖ పక్షాన జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి వేల్పుల స్వామి యాదవ్ పుష్పగుచ్ఛం అందజేసి ఘన సన్మానం చేసారు. ఈ సందర్భంగా స్వామి యాదవ్ మాట్లాడుతూ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయించాలని, సుమారుగా గత ముప్పై సంవత్సరాలుగా భాషా పండితులు సమాన పనికి సమాన వేతనం సమాన గౌరవం లభించక వెట్టిచాకిరి శ్రమ దోపిడికి గురవుతూ ఆత్మగౌరవం చంపుకొని పని చేస్తున్నారని భాషా పండితుల కు పదోన్నతులు కల్పించి న్యాయం చేయాలని, ఈ ప్రజా ప్రభుత్వంతో గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి కృషి, చొరవతో భాషాపండితుల సమస్యలు పరిష్కారమౌతాయనే ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి భాషా పండితుల పదోన్నతులు, టెట్ మినహాయింపులు, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఆర్.యు.పి.పి.టి. జగిత్యాల జిల్లా శాఖ పక్షాన హర్షవర్ధన్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి క్రాంతి కృష్ణ, సభానిర్వహకులు ఆదిలాబాద్ జిల్లా శాఖ అధ్యక్షుడు వివేక్ భవానీ, మెడ్చల్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మన్, కనకయ్య, విజయ్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## పోగుల రాజేశంను బేషరతుగా విడుదల చేయాలి



జగిత్యాల ప్రతినిధి, మార్చి 10 (ప్రజాజ్యోతి) : భారతదేశంలో ఏ రాష్ట్ర పోలీసులు అయినా చట్ట బద్దంగా మెదల వలసిందేనని ప్రొఫెసర్ హర గోపాల్ అన్నారు. ఇతర రాష్ట్రాల పోలీసులు చేస్తున్న అరాచకాలపై తెలంగాణ ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఆదివారం హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో పౌర హక్కుల సంఘం యొక్క 50 వసంతాల సభలు జరిగాయి. పౌర హక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కోశాధికారి అయిన పోగుల రాజేశంను గత ఫిబ్రవరి 11న జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం రేచపల్లి గ్రామం నుండి అక్రమంగా, ఎలాంటి సమాచారం లేకుండా కిడ్నాప్ చేసి తీసుకెళ్లడాన్ని ఈ సభలో తీవ్రంగా ఖండించారు. వెంటనే భేషరతుగా పోగుల రాజేశం ను ఛత్తీస్ ఘడ్ లోని దంతెవాడ జైల్ నుండి విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ తీర్మాణం చేశారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ హర గోపాల్ స్వయంగా పోగుల రాజేశం కుటుంబ సభ్యులను పరామర్శించి వాస్తవ విషయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎలాంటి నోటీసులు, సమాచారం ఇవ్వకుండా ఛత్తీస్ ఘడ్ పోలీసులు నేటికీ రాష్ట్రంలోని ప్రజలను అక్రమంగా ఎత్తుకెళ్లి తప్పుడు కేసులు పెడుతున్నారని ఆరోపించారు. ఈ పద్దతి పూర్తిగా చట్ట విరుద్ధం అన్నారు. స్థానిక ప్రభుత్వం, ఉన్నతాధికారులు వెంటనే స్పందించి ఇలాంటి సంఘటనలపై తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టం చేసి అడ్డుకోవాలని హర గోపాల్ తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు. పోగుల రాజేశం విషయంలో స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విన్నవించి తగు చర్యలు తీసుకొని రాజేశం విడుదలకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. పోగుల రాజేశం భార్య మల్లేశ్వరి, కొడుకు శ్రీనివాస్, పౌర హక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాదన కుమార స్వామి, మార్వాడి సుదర్శన్, చుక్క గంగారెడ్డి తదితరులు ఉన్నారు.

# 'పసిడి' పసుపు..

- **మరింత పెరిగిన పసుపు ధరలు**
- **సాంగ్లీ మార్కెట్ లో క్వింటాల్ పసుపు రూ. 18,900**
- **త్వరలో రూ. 20,000కు పెరుగుతుందన్న రైతుల అంచనా**
- **కేంద్రం ఎగుమతుల పెంపు, దిగుమతుల తగ్గింపులే కారణమంటున్న అధికారులు, వ్యాపారస్తులు**
- **గత ఐదేళ్లలో పెరిగిన పసుపు సాగు విస్తీర్ణం**

జగిత్యాల ప్రతినిధి, మార్చి 10 (ప్రజాజ్యోతి) : పసుపు రైతుల కళ్ళల్లో ఇప్పుడిప్పుడే ఆనందం కనబడుతుంది. అప్పుడప్పుడో 2011లో క్వింటాల్ పసుపు ధర రూ. 16 వేలు ఉండగా ఆ పసుపు ధర ఇప్పుడు ఆల్ టైం రికార్డులను బద్దలు కొట్టింది. గత వారం రోజుల క్రితం నిజామాబాద్ మార్కెట్ యార్డులో పసుపు ధర క్వింటాలుకు రికార్డు స్థాయిలో రూ. 17011 పలకడం పట్ల రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కొందరు రైతులు పసుపును విక్రయించగా క్వింటాలకు రూ. 18,000 వరకు ధర రావడం విశేషం. దీంతో పసుపు రైతుల ఆనందానికి అవధులు లేకుండా పోయింది.



**కేంద్ర ప్రభుత్వం చొరవతోనే...**

గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు మహబూబ్ నగర్ సమావేశంలో ప్రధాని మోడీ తెలంగాణ రాష్ట్రానికి పసుపు బోర్డు ప్రకటన మంజూరు చేయించడం, వెంటనే క్యాబినెట్ లో ఆమోదం తెలపడం, పసుపు బోర్డుకు సంబంధించి గెజిట్ కూడా విడుదలవడం తెలిసిందే. ఈ ప్రకటనతో పసుపు ధరలు గత ఏడాదితో పోల్చుకుంటే ఒక్కసారిగా పెరిగాయి. పసుపు సాగు విస్తీర్ణం గత ఐదేళ్లలో చాలా వరకు పెరిగింది.గత పది సంవత్సరాల నుండి పసుపు ధరలు హెచ్చుతగ్గులు ఉన్నప్పటికీ, గతంలో ఎన్నడూ కనీసం 6-7 వేలు ధర మించలేదు. కానీ గత నాలుగేళ్లలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన విప్లవాత్మక మార్పుల కారణంగా పసుపు ధరలు పెరుగుతున్నాయని అధికారులు, వ్యాపారస్తులు పేర్కొంటున్నారు. దీనికి మరింత బలాన్ని చేకూర్చే విధంగా గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. 2018-19 లో పసుపు ఎగుమతులు 1,33,600 టన్నులు కాగా, 2022-23 నాటికి ఇది 1,70,085 టన్నులకు చేరింది. ఒకవైపు కేంద్రం ఎగుమతులను ప్రోత్సహిస్తూనే, పసుపు దిగుమతులను క్రమక్రమంగా తగ్గించింది. 2018-19లో 30,578 టన్నుల పసుపు దిగుమతి చేసుకోగా, 2022-23 నాటికి దిగుమతులను 16,769 టన్నులకు తగ్గించింది.

**హర్షం వ్యక్తం చేస్తున్న పసుపు రైతులు**

ప్రస్తుతం పెరిగిన పసుపు ధరలపై నిజామాబాద్ ఎంపీ అర్వింద్ స్పందిస్తూ మునుపెన్నడూ లేనటువంటి విధంగా పసుపు ధరలు మార్కెట్లో ఉండటం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ, క్వింటాలు పసుపు ధరను 20,000 కల్పించే విధంగా చర్యలు చేపట్టినట్లు వివరించారు. వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రొడక్ట్ కింద కేంద్రం నిజామాబాద్ జిల్లాకు పసుపును ఎంపిక చేయడం, రాష్ట్రానికి పసుపు బోర్డు మంజూరు చేయడం, ఎగుమతులను పెంచి, దిగుమతులను సగానికి తగ్గించడం, స్పైసెస్ బోర్డుతో పని చేయించడం తదితర కారణాల వల్ల పసుపుకు మంచి ధర లభిస్తుందన్నారు. ప్రస్తుత ధరలను కూడా రూ.20,000 పలికే విధంగా చేసి తమ రికార్డును తామే తిరగరాస్తామన్నారు. గతంలో పని చేసిన బీఆర్ఎస్,కాంగ్రెస్ ప్రభుత్వాలు పసుపు రైతులను నట్టేట ముంచాయని, సేంద్రీయ ఎరువుల ధరలు, కూలీ ఖర్చులు మహారాష్ట్రతో పోల్చుకుంటే మూడింతలు ఉండడం, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించలేక, వేలాదిమంది యువ రైతులు గల్ఫ్ దేశాలకు వలస వెళ్లడం తదితర కారణాల వల్ల జిల్లాలో సాగు విస్తీర్ణం తగ్గిందని కానీ దేశీయంగా మాత్రం సాగు విస్తీర్ణం పెరిగిందని తెలిపారు. కాగా పెరిగిన పసుపు ధరలతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా పసుపు ధర రావడంతో ఆనందంతో మునిగి తేలుతున్నారు.

# మహిళా అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

**కచ్చితంగా ఆరు గ్యారంటీలనుఅమలు చేసి తీరుతాం**
**ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

జగిత్యాల ప్రతినిధి, మార్చి 10 (ప్రజాజ్యోతి) : మహిళా అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని అలాగే ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటామని రాష్ట్ర ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పష్టం చేశారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని దేవిశ్రీ గార్డెన్స్ లో ఆదివారం జగిత్యాల జిల్లా మహిళ కాంగ్రెస్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన "నారి న్యాయ సమ్మాన్ సమ్మరో" కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొనగా జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాడిపత్రి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి, జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి తాటిపర్తి శోభారాణి, పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పిప్పరి అనితలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేసి అన్నీ రంగాల్లో సముచిత స్థానం కల్పించడం జరుగుతుందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం అమలు చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర మహిళ సోదరీమణులకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని తెలిపారు. 10 ఏళ్ల బీఆరెస్ ప్రభుత్వ పాలనలో విసిగిపోయిన ప్రజలు మార్పు కోరి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తెచ్చారని అందులో మహిళల పాత్ర కీలకమన్నారు. తెలంగాణా బిల్లు పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన సమయంలో స్పీకర్ గా మీరా కుమారి సహకారం, సోనియాగాంధీ నాయకత్వంలో ప్రత్యేక రాష్ట్రం సిద్ధినిచ్చిందని విప్ లక్ష్మణ్ కుమార్ వివరించారు. మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి మాట్లాడుతూ ప్రపంచంలోనే భారతీయ మహిళలకు గుర్తింపు ఉందన్నారు. ఎక్కడ మహిళ గౌరవింపబడుతారో అక్కడే మహిళలు పూజింపబడుతారని పేర్కొన్నారు. మహిళా తల్చుకుంటే ఏదైనా సాధిస్తుందని, మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని జ్యోతి పిలుపునిచ్చారు. జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు విజయలక్ష్మి మాట్లాడుతూ బీజేపీ హయాంలో దేశ వ్యాప్తంగా మహిళలపై అత్యాచారాలు జరిగాయని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు గౌరవించి సంక్షేమ పథకాలు మహిళల పేరిట అమలుచేస్తుందన్నారు. మణిపూర్ సంఘటన దురదృష్టకరమని చెబుతూ ఈ విషయమై కాంగ్రెస్ అధినేత రాహూల్ గాంధీని పార్లమెంటులో మాట్లాడనీయకపోవడం శోచనీయమని అన్నారు. అనంతరం విజయలక్ష్మి ఆధ్వర్యంలో విప్ తో మహిళా దినోత్సవం కేక్ కట్ చేసి అందరికి తినిపించారు. మహిళలను సర్టిఫికెట్లు, శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్టీసీ డిపో మేనేజర్ సునీత, నాయకురాళ్లు గోపి మాధవి, మచ్చ కవిత, బింగి సుమ, సోగ్రాభి, చెరుకు పద్మ, చిట్ల లత, రూప, నాగిరెడ్డి రజిత, శిరీష, సుమ, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

**మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి**
**ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి**

జగిత్యాల టౌన్, మార్చి 10 (ప్రజాజ్యోతి) : మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జగిత్యాల పట్టణంలోని టవర్ సర్కిల్ వద్ద మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ బైక్ ర్యాలీనీ ప్రారంభించి, కొత్త బస్టాండ్ పాతబస్టాండ్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ ఆకాశమే హద్దుగా మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా రాణిస్తున్నారని, సమాజంలో తమకంటూ ఓ ప్రత్యేకత, హోదాను, గుర్తింపును తెచ్చుకుంటున్నారని అన్నారు. కీలక పదవుల్లోనూ రాణిస్తున్నారని, రాజకీయంగానూ తమ ప్రతిభను నిరూపించుకుంటున్నారని అన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ జ్యోతి మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో ధీటుగా రాణిస్తున్నారన్నారు. మహిళలు ధైర్యంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలన్నారు. దేశ స్థితిగతులు మార్చడంలో మహిళలు ప్రముఖ ప్రాత పోషిస్తున్నారని ఆమె పేర్కొన్నారు. రాణి రుద్రమాదేవి, వీరనారి ఝాన్సీలక్ష్మిభాయి వంటి మహనీయులు కనబడుతారని, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో వీరోచిత ఉద్యమాన్ని నడిపించిన మల్లు స్వరాజ్యమూ ఇప్పటి తరానికి ఆదర్శప్రాయమని జ్యోతి అన్నారు. అంతరిక్షం వరకు దూసుకుపోయి తన జీవితాన్ని జాతికి అంకితం చేసిన కల్పనాచావ్లా, అంధురాలైనప్పటికీ మహిళల అభ్యున్నతికై పోరాడిన హెలెన్కెల్లర్ కూడా ఒక దీర వనితేనని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాటిపర్తి విజయ లక్ష్మి దేవేందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ పిప్పరి అనిత, మహిళలు పాల్గొన్నారు.



